వీడని ముంపు

- పట్టించుకునే వారికోసం బాధితుల ఎదురుచూపులు
- నీటి నిల్వతో పాములు, విష పురుగుల బెడద
- వెంటాడుతున్న రోగాల భయం
- విజయవాడ ఫ్లడ్ డ్యూటీ అంటూ వెళ్లిపోతున్న ఉద్యోగులు



పట్టణంలోని వీరభద్రపురం ప్రధాన రహదారిలో నిలిచిన వర్షం నీరు



పట్టణంలోని ఏడో వార్డు రోడ్డులో నిలిచిన వర్షం నీటిలో ఆడుకుంటున్న పిల్లలు

పెడన:ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుత లమైన లోతట్టు ప్రాంతాలు ఇప్పుడిప్పుడే తేరుకుం టున్నాయని అనుకుంటున్న తరుణంలో మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. ఇప్పటికే నీరు నిలిచి బయటకు పారుదల లేకపోవడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని పలు కాలనీ వాసులు, గ్రామస్తులు, పట్టణ వాసులు వాపోతున్నారు. విష జ్వరాలు విజృంభిస్తున్న ఈ సమయంలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేయకపోతే మరిన్ని విష జ్వరాలు ప్రబలుతాయని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు సతమతమవుతున్నారు.

జలదిగ్బంధంలోనే ఐసీడీఎస్ కార్యాలయం

మచిలీపట్నంటౌన్: ఇటీవల కురుస్తున్న భారీ వర్షా లకు నగరంలోని ఐసీడీఎస్ మచిలీపట్నం ప్రాజెక్టు కార్యాలయం ఇంకా జలదిగ్బంధంలోనే ఉంది. బస్టాండ్ సమీపంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఈ కార్యాలయం పల్లపు ప్రాంతంలో ఉండటంతో వర్షానికి కార్యాలయ ఆవరణలో నీరు చేరుతోంది. అప్పటికే ఉదయం కురిసిన భారీ వర్షానికి తోడు ముంపు బారిన పడి తేరుకుంటున్న సమ యంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి మళ్లీ కార్యాలయం ముంపు బారిన పడిం ది. సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు స్పం దించాలని సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కోరుతున్నారు.

ఇంకా నీటిలోనే పొలాలు

నాగాయలంక: అధిక వర్షాలకు మండలంలో నీట మునిగిన నాలుగు వేల ఎకరాలలో వరిపైరు బుధవారం నాటికి కూడా నీటిలోనే మునిగి జలా శయాలను తలపించడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. భావదేవరపల్లి రెవెన్యూ పరిధి, బోడవరం, కమ్మనమోలు ప్రాంతాల్లో పొలాలు ఇంకా చెరువులు మాదిరిగానే ఉన్నాయి. నాగా యలంక మాట్ వద్ద వరద నీటి మట్టం తగ్గిపోవ డంతో సాధారణ పరిస్థితి నెలకొంటోంది. నాగా యలంక పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సూపర్ శానిటేషన్ జరిపి డ్రెయిన్లలో మురుగు తొలగిస్తున్నారు. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పునరావాస కేంద్రం బుధవారం కొనసాగింది. మండలంలోని 3 కేంద్రాల్లో 342 మందికి భోజన వసతి కల్పించారు. నాగాయలంక కేంద్రంలో పశ్చిమ బెంగాల్ నుంచి వలస వచ్చిన కూలీలు సుమారు వంద మందికి మూడు రోజులుగా భో జన వసతి కల్పించారు. మండల తహసీల్దార్ ఎం.హరనాథ్, స్థానిక ఎస్ఐ కె.రాజేష్, ఎంపీడీఓ కె.సీతారామ్‌కుమార్, ఈఓపీఆర్డీ కె.అప్పల నర సమ్మ సేవలు అందిస్తున్నారు.



హనుమాన్ కాలనీలో నిలిచిన మురుగు



పట్టణంలోని 13వ వార్డులో ఒక సందులో నిలిచిన వర్షం నీరు



వర్షపు నీటిలో ఐసీడీఎస్ బందరు ప్రాజెక్టు కార్యాలయ ఆవరణ



నాగాయలంక గ్రామ పంచాయతీలో డ్రెయిన్ బాగుచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు



నాగాయలంక మండలం చోడవరం పల్లలో చెరువులను తలపిస్తున్న వరి పొలాలు



ఖాళీగా దర్శనమిస్తున్న పెడన రెండో సచివాలయం



ఇద్దరు ఉద్యోగులు మాత్రమే ఉన్న నడుపూరు గ్రామ సచివాలయం

క్లుప్తంగా

ఆలయం గేటుకు చుట్టుకున్న పాము



కె.కొత్తపాలెం (మోపిదేవి): మండలం లోని కె.కొత్త పాలెం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణు గోపాల స్వామి దేవస్థానంలో విషసర్పాలు తిష్టవేశాయి. అర్చకులు ఆలయంలో వరద మురుగు తొలగించి, సంప్రోక్షణ చేసుకునేం దుకు బుధవారం ఉదయం ఆలయం వద్దకు వెళ్లారు.పెద్ద కట్లపాము తలుపు గేటుకు చుట్టుకుని ఉండటాన్ని గమనించి ఆలయ ఈవోకు సమాచారం ఇచ్చారు. కృష్ణానది ఒడ్డున దేవస్థానం ఉండటంతో నదికి వరద రావడంతో పాములు, క్రిమికీటకాలు ఆలయం లో నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. సమస్యపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

14 మద్యం బాటిళ్లు స్వాధీనం

నాగాయలంక: స్థానిక ఓల్డ్ న్యూస్ థియేటర్ వద్ద బడ్డీకొట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెం దిన మాదివాడ సుబ్బారావును పట్టుకుని, అతని నుంచి 14 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్.ఐ కలి దిండి రాజేష్ బుధవారం చెప్పారు. తన కొట్లో మద్యం బాటిళ్లు అక్రమంగా ఉంచి అధిక ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం రావడం తో తనిఖీ చేశామన్నారు. లైసెన్స్ లేకుండా మద్యం బాటిళ్లు కలిగి ఉన్న సుబ్బారావును పట్టుకున్నామన్నారు. స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.

శతాధిక వృద్ధుడు మృతి

రాజుపురం(మోపిదేవి): స్వాతంత్య్ర సమరయో ధుడు, చల్లపల్లి జమిందార్ కోట నౌకరు శతాధిక వృద్ధుడు కట్టెపల్లి కోటయ్య (119) బుధవారం మృతి చెందాడు. మండలంలోని పెదకళ్లేపల్లి శివారు రాజుపురానికి చెందిన కోటయ్య 1905లో జన్మించినట్లు, 1915 నుం చి జమిందార్ కోటలో పనిచేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం గ్రామం లోనే ఉంటూ వ్యవసాయ పనులుచేస్తూ ఏడు గురు సంతానంతో జీవించారు. కోటయ్య భార్య రావమ్మ 2011లో మృతి చెందగా, ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమార్తు ఉన్నారు. ఆయన మృతదేహానికి గ్రామస్తులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

బందరులో వర్షం



మచిలీపట్నంటౌన్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా బుధవారం తెల్లవారు జామున జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో వర్షం కురిసింది. వర్షంతో ప్రధాన రహదారు లతో పాటు ప్రధాన కూడలి అయిన కోనేరు సెంటర్ చుట్టూ వర్షపు నీరు చేరింది. దీంతో ప్రధాన రహదారిలో ప్రయాణించే వాహనదా రులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యా రు. వరద ముంపు బాధల నుంచి తేరుకుం టున్న ప్రజలకు అల్పపీడనం వల్ల కురిసిన వర్షంతో ఇబ్బందులు తప్పలేదు. గురువారం మరో అల్పపీడనం ఏర్పడి వర్షాలు కురిస్తే ఇబ్బందులు తప్పవని ఆందోళన చెందుతు న్నారు.

'ఛత్తీస్‌గఢ్‌లో జరిగింది బూటకపు ఎన్‌కౌంటరే'

మంటసాల: ఛత్తీస్‌గఢ్‌లో 9 మంది మావోయి స్టులు మృతి చెందడానికి కారణం బూటకపు ఎన్‌కౌంటరేనని పీపీ హక్కుల సంఘం కృ ష్ణా జిల్లా కమిటీ సభ్యుడు జక్కా కేశవరావు అన్నారు. మంటసాల గౌరసిత కాలనీలో కేశవ రావు బుధవారం మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్‌లో 9 మంది మావోయిస్టులు మృతి బాధాకరమన్నారు. అటవీ ప్రాంతంలో సీఆర్పీ ఎఫ్, డీఆర్జీ దళాలకు, మావోయిస్టుల మధ్య ఎదురెదురు కాల్పులు జరిగితే ఇరు వర్గాల వారికి నష్టం జరిగేదన్నారు. కానీ ఒకవైపు వర్గానికే ప్రాణనష్టం జరగడం ఎన్‌కౌంటర్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఏకపక్ష కాల్పులు జరపడం దారుణమన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్లు, అరెస్టులను నిలిపి వేయాలని కేశవరావు విజ్ఞప్తి చేశారు. ఈ సం ఘటనను మానవహక్కులు, కమ్యూనిస్టులు ఖండించాలని కేశవరావు కోరారు.

ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి

చిలకలపూడి(మచిలీపట్నం):నగరంలో గణపతి నవరాత్రుల నిర్వహణకు ముందుగా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని రాబర్ట్‌సన్‌పేట సీఐ కె.ఏసుబాబు తెలిపారు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్ ఆవరణలో నగరంలోని గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో బుధ వారం సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో సీఐ మాట్లాడుతూ పబ్లిక్ ప్రదేశాల్లో విగ్ర హాలు ఏర్పాటు చేసేవారు ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. సొంత స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే వారు ఆ స్థల యజమాని అనుమతి పొందాలన్నారు. అనుమతి తీసుకున్న మాత్రమే మైక్‌లు, సౌండ్ బాక్స్‌లు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాం స్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్స్‌లు నిర్వహించకూడదన్నారు. ప్రశాంతవాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేలా సహకరించాలని ఆయన సూచించారు.

దివి సీమలో తగ్గుముఖం పట్టిన వరద

- వరద నీటి నుంచి బయట పడిన అక్విడెక్టు
- పాత ఎడ్లంకలో నదిలో కొట్టుకుపోయిన నాలుగు గృహాలు
- మునిగిన ఇళ్లను చూసి కన్నీరు మున్నీరవుతున్న బాధితులు
- కొనసాగుతున్న పునరావాస కేంద్రాలు



ఎడ్లంకలో కోతకు గురైన ప్రాంతాన్ని చూపిస్తున్న స్థానికులు

అవనిగడ్డ: గత మూడు రోజుల నుంచి దివిసీమ వాసులను వణికిస్తున్న వరద తగ్గుముఖం పట్టింది. రెండు రోజులుగా వరద నీటిలో ఉన్న పులిగడ్డ అక్వి డెక్టు బుధవారం బయట పడింది. వరద ముంపులో ఉన్న దక్షిణ చిరువోలులంక, పులిగడ్డ రేగుల్లంక, వసుమట్ట, కె.కొత్తపాలెం, బొబ్బర్లంక గ్రామాలు వరద నీటి నుంచి బయట పడ్డాయి. ఎడ్లంక గ్రామం ఇంకా వరద నీటిలోనే ఉంది. వరద నీటి నుంచి బయట పడిన ఇళ్లను, పాడైపోయిన వస్తువులను చూసి బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు.

తేరుకున్న అక్విడెక్టు..

వరద నీటిలో మునిగి పోయిన పులిగడ్డ అక్విడెక్టు బుధవారం రెండు అడుగుల మేర బయట పడింది. ఇక్కడ రెండు రోజుల క్రితం 28 అడుగుల మేర ఉన్న వరద 16 అడుగులకు తగ్గింది. పులిగడ్డ పం చాయతీ పరిధిలోని రేగుల్లంక, పల్లెపాలెం, వసుమ ట్ట ప్రాంతాలు వరద ముంపు నుండి బయట పడ్డాయి. దక్షిణ చిరువోలులంకలో నిలిచిపోయిన రాకపోకలు బుధవారం కొనసాగాయి. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు కొనసాగుతున్నాయి. నాగాయలంక మండలం ఏం కిపాలెం గొల్లమంద గ్రామాల మధ్య ఉన్న రహదారి పూర్తిగా కోతకు గురవడంతో ఈ రెండు గ్రామాలకు రాకపోకలు తెగిపోయాయి. అవనిగడ్డ మండలంలోని పాత ఎడ్లంక గ్రామంలో నాలుగు నివాస గృహాలువరద నీటిలో కొట్టుకుపోయా యి.దీంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. వరద తగ్గడంతో కరకట్ట వెంట కాపలా కాసిన ప్రజలు వరద తగ్గడంతో ఊపిరి పీల్చుకున్నారు.

వరద బాధితులకు ఆపన్న హస్తం



కె.కొత్తపాలెంలో వరద బాధితులకు భోజనాలు అందిస్తున్న శ్యాంసన్ దంపతులు

కె. కొత్తపాలెం(మోపిదేవి): పీస్ గాస్పెల్ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ శ్యాంసన్ సహకారంతో వరద బాధితులకు భోజనాలు ఏర్పాటు చేశారు. మండ లంలోని కె.కొత్తపాలెం ఎస్సీ ఏరియాలో సుమారు 1,100 మంది వరద బాధితులకు బుధవారం భోజనాలు అందజేశారు. బుర్రి శ్యాంసన్, ప్రభు కుమారి దంపతులు బాధితులకు భోజనాలు వడ్డిం చారు. గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, మాజీ సర్పంచ్ పాలిమెట్ల వెంకటేశ్వరరావు, బోడాబత్తిన పూర్ణచంద్రరావు, కె.తెల్ల యోకోబు, కొక్కిలిగడ్డ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంక: మండల శ్రీకనక దుర్గ కృష్ణవేణమ్మ కాపు సంక్షేమ సేవా సంఘం విపత్తు సమయంలో పేద వర్గాల ప్రజలకు అన్నదాన సేవకు ముందు వరుసలో నిలబడిందని సంఘ అధ్యక్షుడు బోగాది సోమశేఖర్ (చిన్నారి) బుధవారం అన్నారు. తన ఆర్థిక సౌజన్యంతో నాగాయలంక కృష్ణానది తీరంలో బాధితులకు పులిహోర పొట్లాలు, బిస్కట్లు అం దించామని, మంగళ, బుధవారాల్లో 400 మందికి పైగా నిర్వాసితులకు భోజన వసతి కల్పించామ న్నారు. సంఘం సీనియర్ సలహాదారుడు పోలిశెట్టి మురహరిరావు, నాయకులు తోట శ్రీనివాసరావు, పేర్ల శ్రీహరి, బండ్రెడ్డి శివప్రసాద్, విజయ తదిత రులు పాల్గొన్నారని పేర్కొన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో బెంగాల్ నుం చి వలస వచ్చిన కూలీలకు అధికారులు భోజన వస తి కల్పించారు.

పశుగ్రాసం అందజేత

అవనిగడ్డ: మండల పరిధిలోని ఎడ్లంక గ్రామానికి చెం దిన పశువులకు పౌల్ట్రీ రామకృష్ణ విక్కుర్తి శ్రీనివాస్ బుధవారం పశు గ్రాసాన్ని అందించారు. గ్రామంలో పశువుల పరిస్థితిని మలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ విక్కుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లా రు. స్పందించిన ఆయన 250 కట్టల ఎండుగడ్డి, మూడు క్వింటాళ్ల పచ్చిగడ్డిని, ప్రత్యేక మేతను అందిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పీతా వెంక టేశ్వరరావు, మునిపల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

దుప్పట్లు, చీరల పంపిణీ

మోపిదేవి(మచిలీపట్నం): మండలంలోని కొడాలి గ్రామానికి చెం దిన శంభో క్షేత్రం మహేశ యోగా సాధకుల అధ్య ర్యంలో తుమ్మల పెద్ద సాంబి దారు సౌజన్యంతో తొట్టవ ల్లూరు గ్రామంలోని వరద బాధితులకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, గోరంట్ల సుబ్రహ్మణ్యేశ్వర రావు, శంభో క్షేత్రం ప్రతినిధుల చేతుల మీదుగా 200 మందికి దుప్పట్లు, చీరలు, ఆహార పదార్థాలు పం పిణీ చేశారు.

ఉపాధి కోల్పోయిన చేనేతలను ఆదుకోవాలి

ఘంటసాల: రెక్కాడితే గాని డొక్కాడని చేనేత కార్మి కులకు ప్రభుత్వం అండగా నిలవాలని చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు జాగం సుధాకర రావు, తిరుదాసు భావనా రుషి అధికారులను కోరారు. వర్షాలకు ఉపాధి కోల్పోయిన చేనేత కార్మి కులకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతూ మండల తహసీల్దార్ వి.విజయ ప్రసా ద్‌కు ఘంటసాల చేనేత కార్మిక సంఘాల నేతలు, కార్మికులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. సుధాకరరావు, భావనారుషి మాట్లాడుతూ భారీ వర్షాలకు మగ్గం గుంతల్లోకి నీరు చేరి మగ్గాలు నిలిచిపోయాయన్నారు. దీంతో కార్మికులకు పని లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఘం టసాల, లంకపల్లి, తాడేపల్లి గ్రామాలలో 450 మం ది కుటుంబాలు చేనేత వృత్తిని సాగిస్తున్నాయ న్నారు. ఇబ్బందులకు గురవుతున్న చేనేత, అనుబంధ పనుల కార్మికులకు ప్రభుత్వం తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకు లను అందించి ఆదుకోవాలని కోరారు. వరి నష్టపో యిన చేనేత కార్మికులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. చేనేత కార్మికులు తుమ్మలపల్లి మురళీ కృష్ణ, తుమ్మలపల్లి శ్రీనివాసరావు, పండల కోటేశ్వర రావు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

పశుదాణా అందజేత

కె.కొత్తపాలెం(మోపిదేవి): పశుసం వర్ధక శాఖ ఆధ్వ ర్యంలో మండలంలోని కె.కొత్తపాలెం, బొబ్బర్లంక వరద గ్రామాల్లో పశువులకు దాణా బుధవారం అంద జేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ నందకి షోర్ మాట్లాడుతూ మండలానికి మూడు టన్నుల మిశ్రమ దాణా రాగా, కె. కొత్తపాలెంలో రెండు టన్నులు, బొబ్బర్లంకలో ఒక టన్ను దాణాను 54 మంది రైతులకు అందజేశారు. ఒక్కొక్క పశువుకు ఐదు కిలోల వంతున 350 పశువులకు, 1,200 గొర్రెలకు ఈ దాణాను అందజేసినట్లు డాక్టర్ నంద కిషోర్ వివరించారు. గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, మండల కో-ఆప్షన్ సభ్యుడు చందన రం గారావు, జనసేన మండల అధ్యక్షుడు పుష్పదవ రత్నగోపాల్ పలువురు రైతులు పాల్గొన్నారు.

నేడు గురువులకు పురస్కారాల ప్రదానం

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులకు పురస్కారాలను గురుపూజోత్సవసందర్భంగా అంద జేస్తామని డీఈవో తాహెరా సుల్తానా పేర్కొ న్నారు. పురస్కారాలు స్వీకరించే వారి వివరాలను వెల్లడించారు.

పురస్కార గ్రహీతలు వీరే..

✦ **ప్రధానోపాధ్యాయులు:** డీఎస్ శ్రీనివాసన్ (ఎస్ జీఆర్ఓ గవర్నమెంట్ హైస్కూల్, గుడివాడ), కేవీవీకే సుధాకర్ (జెడ్పీహెచ్ఎస్ ఆత్కూరు), పి.జయంతి (జెడ్పీహెచ్ఎస్, మోపిదేవి)

✦ **స్కూల్ అసిస్టెంట్లు:** కె. హరికిరణ్ (గవర్నమెంట్ డైట్ కళాశాల, అంగలూరు), కె.శ్యామ్‌ప్రియ దేవి (జెడ్పీహెచ్ఎస్, ఉయ్యూరు), జి. రమేష్ (ఏజేకే మునిసిపల్ హైస్కూల్, గుడివాడ), ఎస్‌వీఎస్ఎస్ ఫణికుమార్ (జెడ్పీహెచ్ఎస్, ఆగిరిపల్లి), ఎంసీ హెచ్‌వీఎల్‌వీఎన్ కృపావర్ధన్ (జెడ్పీహెచ్ఎస్, పెనమలూరు), కె. కృష్ణవేణి (గవర్నమెంట్ హైస్కూ ల్, అవనిగడ్డ), బీవీపీ శ్రీలత (జెడ్పీహెచ్ఎస్, పోరంకి), హుమాయున్ సుల్తానా (ఏజేబీఎం గరల్స్ హైస్కూల్, గుడివాడ), బి. శ్రీనివాసరావు (జెడ్పీహెచ్ఎస్, పెనమలూరు), జి. వెంకటేశ్వర రావు (జెడ్పీహెచ్ఎస్, పెనమలూరు), సయ్యద్ నసార్ (జెడ్పీహెచ్ఎస్, చిట్టిపాలెం), సీహెచ్ రజని (రాంజీ హైస్కూల్, మచిలీపట్నం), షాహజ బేగం (జెడ్పీహెచ్ఎస్, అర్థమూరు), మీర్జా అబూసిఫ్రెయిన్ (జెడ్పీహెచ్ఎస్, ఆగ్నిపురం), ఎ. సుబ్రహ్మణ్యం (జెడ్పీహెచ్ఎస్, మల్లవోలు), సయ్యద్ అక్తర్ (జెడ్పీహెచ్ఎస్, కొత్తవరం), ఈ. వెంకటేశ్వరరావు (గాంధీ మునిసిపల్ హైస్కూల్, గుడివాడ), పీవీ సత్యనారాయణ (ఆంధ్ర నలంద మునిసిపల్ హైస్కూల్, గుడివాడ), వై. వెంకటేశ్వ రరావు (ఎంపీపీఎస్, సింగన్నగూడెం), జి. రాం బాబు (జెడ్పీహెచ్ఎస్, పెదపట్నంపల్లి)

✦ **సెకండ్ గ్రేడ్ టీచర్లు:** పి. నిర్మల (ఎంపీపీఎస్, పెద ఓగిరాల), కె. పవన్‌కుమార్ (మునిసిపల్ ప్రైమరీ స్కూల్, గుడివాడ), జి. సునీత (ఎంపీపీ ఎస్, కేసరపల్లి), సీహెచ్ హారిణి (ఎంపీపీఎస్, ఎల్ ఎన్ పురం), పి. నిరంజనరావు (ఎంపీయూపీఎస్, వేణుగోపాలపురం), ఎస్. పోతురాజు (ఎంపీపీ ఎస్, పాలకాయతిప్ప), ఎస్. సురేష్‌బాబు (ఎంపీ యుపీఎస్, కమ్మనమోలు), డి. నళిని కుమారి (ఎంపీయుపీఎస్, మడిచర్ల), డి. శ్రీహరిరావు (ఎంపీపీఎస్, రొయ్యూరు), ఎస్. సువర్ణలత (ఎం పీపీఎస్, వీరవల్లి), ఎం. రాజేష్ (ఎంపీపీఎస్, గురిందపల్లి), రహీమున్నీసా (ఎంపీపీఎస్, ముస్తాబాద), పి. పాల్ (జెడ్పీహెచ్ఎస్ నార్త్‌వల్లూ రు), ఎస్. అంకరవి (ఎంపీపీఎస్, కుర్నాపురం), వి. వెంకటేశ్వరరావు (ఎంపీపీఎస్, వీరంకి), ఎ. లక్ష్మీదుర్గ (ఎంపీపీఎస్, దావోజీగూడెం), కె.శివనా గశ్రేష్ఠ (ఎంపీపీఎస్, మల్లవల్లి), ఆర్.సరోజకు మార్ (ఎంపీపీఎస్, కొరగల్లేపల్లి), వి. అబ్రహాం రాజు (ప్రభుత్వ పాఠశాల, పెరికీడు), ఎండీ యాకూబ్ (ఎంపీపీఎస్, మామిడికోళ్ల), జె.కుమారి (ఎంపీపీఎస్, దావోజీగూడెం) పురస్కారాలు స్వీకరించేవారిలో ఉన్నారు.

బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తాం

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరి

మచిలీపట్నంటౌన్: బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా పనిచే స్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరి అన్నారు. జిల్లా కేం ద్రమైన మచిలీపట్నంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకుడు వంతం వెంకట గణేంద్రకు తొలి సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో మూడు లక్షలకు పైగా పార్టీ సభ్యత్వాలను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించి నట్లు తెలిపారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు హెలికా ప్టర్లను ఏర్పాటు చేశామన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేంద్రం పంపించింద న్నారు. బీజేపీ మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సోడిశెట్టి బాలా జీ, పార్టీ నాయకులు ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర మూర్తి, వైరవార్ పాండురం గారావు, గంట సతీష్, నాగరింగు రాము తదితరులు పాల్గొన్నారు.

నాట్లు వేసి పది రోజులే అయితే ఇలా చేయండి

కృత్తివెన్ను: పొలాల్లో ముంపు నీటిని రైతులు సాధ్యమైనంత మేర బయటకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని ఏవో జెన్నీ తెలిపారు. బుధవారం ఆమె మండలంలోని మునిపెడ, నీలిపూడి, కొమాళ్లపూడి, సీతనపల్లి గ్రామాల్లో మునిగిపోయిన వరిపైరును పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. నాట్లు వేసి 10 రోజులు అయిన చేలల్లో అధికశాతం చేను దెబ్బతిందన్నారు. దెబ్బతిన్న మొక్కల స్థానంలో కొత్తగా నాట్లు వేసుకోవాలన్నారు. మొక్క త్వరగా నిలదొక్కుకోవాలంటే ఎకరాకు 20 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్‌ను చల్లుకోవాలన్నారు. తెగుళ్ల నుంచి కాపాడుకోవాలంటే కార్బండి జం, మాంకోజెబ్‌ను 2 గ్రాముల వంతున లీటరు నీటిలో కలిపి మొక్కంతా తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు.

వరద గ్రామాల్లో పశుదాణా అందజేత

కె.కొత్తపాలెం(మోపిదేవి): మండలంలో కె.కొత్తపాలెం, బొబ్బర్లంక వరద గ్రామాల్లో పశువులకు దాణాను బుధవారం అందజేశారు. మండల పశువై ద్యాధికారి డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ మండలానికి మూడు టన్నుల మిశ్రమ దాణా రాగా, కె. కొత్తపాలెంలో రెండు టన్నులు, బొబ్బర్లంకలో ఒక టన్ను దాణాను 54 మంది రైతులకు అందజేశారు. 350 పశువులకు, 1,200 గొర్రెలకు అందజేసినట్లు డాక్టర్ నందకిషోర్ వివరించారు. సర్పంచ్ కొక్కి లిగడ్డ మాధవి, చందన రంగారావు, పుష్పదవ రత్నగోపాల్ పాల్గొన్నారు.

విచారణపై సందేహాలుంటే అడగండి

చిలకలపూడి(మచిలీపట్నం): గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజ నీరింగ్ కళాశాలలో జరుగుతున్న విచారణలో సందేహాలు ఉంటే విద్యార్థిని, విద్యార్థులు తెలియజేయాలని జిల్లా పోలీస్ కార్యాలయం బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు కళాశాలలో విచారణ చేస్తున్న కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ)ను కలిసి నేరుగా అనుమానాలు, సం దేహాలను తెలియజేయవచ్చని సూచించారు.

పింఛన్ల బదిలీకి అవకాశం

ఘంటసాల: ఎన్టీఆర్ భరోసా పిం ఛన్ తీసుకునే వారు తమకు అను కూలమైన ప్రాంతానికి బదిలీ చేసుకోవడానికి ప్రభుత్వం అవ కాశం కల్పించినట్టు ఇన్‌చార్జి ఎంపీ డీవో కేజే శ్రీనివాసరెడ్డి బుధ వారంతెలిపారు. ఆయన మాట్లాడు తూ ఒక చోట నుంచి మరో ప్రాంతానికి పింఛను బదిలీ చేయాలనుకున్నావారు ఆ ప్రాంతానికి సంబంధించిన జిల్లా, మండలం, సచివాలయం పేరు, ఆధార్ జిరాక్స్‌తో ప్రస్తుతం పిం ఛన్లు తీసుకుంటున్న గ్రామ సచివా లయంలో దరఖాస్తు చేయాలన్నారు.